ప్రధాన కూడళ్లకు నాయకుల పేర్లు


మున్సిపల్ కమిషనర్ భానుప్రతాప్

బాపట్ల: పట్టణంలోని కూడళ్లకు నాయకుల పేర్లు పెట్టేందుకు రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానం చేశాయి. పట్టణంలోని వివిధ రహదారుల విస్తరణ అనంతరం ప్రధాన రహదారులకు వివిధ నాయకుల పేర్లు నామకరణం చేసేందుకు మున్సిపల్ కార్యాలయంలో అన్ని పార్టీ నాయకులతో మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కాగిత సుధీర్‌బాబు, జనసేన నాయకులు తులసికుమారి, శివన్నారాయణ, టీడీపీ నాయకులు తానికొండ దయా బాబు, సీపీఐ నాయకుడు జేబీ శ్రీధర్, సీపీఎం నాయకుడు కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రవి, బీఎస్పీ నాయకులు కాగిత కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మామిడి రమేష్ పాల్గొన్నారు.









అర్హుల మేలు కోసమే జగనన్న సురక్ష

- మంత్రి మేరుగ నాగార్జున
- కోనేటిపురంలో సర్టిఫికెట్లు పంపిణీ

కోనేటిపురం(భట్టిప్రోలు): అర్హులకు సంక్షేమ పథకాలు అందేటట్లుగా చూడడమే జగనన్న సురక్ష లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున అన్నారు. స్థానిక గ్రామ సచివాలయంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మంత్రి నాగార్జున మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి సచివాలయంలో ప్రజలకు 11 రకాల సేవలు ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. సచివాలయం పరిధిలో 830 ధ్రువీకరణ పత్రాలు అందించారు. కార్యక్రమంలో రేపల్లె ఆర్డీఓ జగన్నాథం పార్థసారథి, ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖరరావు, సర్పంచి మోర్ల వెంకటేశ్వరమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, వైస్ ఎంపీపీలు కొతరపు పిచ్చయ్యశాస్త్రి, మల్లోలు ఉషారాణి, జేసీఎస్ కన్వీనర్ గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ శేరు శ్రీనివాసరావు, ఆళ్లమూడి, రాచూరు సర్పంచులు పెద్దిశెట్టి రాంబాబు, జయవరపు రాధాకృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి అడిగోపుల చినవెంకటేష్‌బాబు పాల్గొన్నారు. మండలంలోని ఐలవరం-1 సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ ఎం.హనుమతరావు హాజరై 730 ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ డి.వెంకటేశ్వరరావు, సర్పంచి మాచర్ల కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు మురుగుడు శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ మాచర్ల హేమసుందరరావు, ఇన్‌చార్జి సెక్రటరీ ఎండీ జిక్రియ, ఈఓపీఆర్డీ టి. ఊహారాణి పాల్గొన్నారు.


భట్టిప్రోలు మండలం కోనేటిపురంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న మంత్రి నాగార్జున

రేపల్లె మండలంలో..

రేపల్లె రూరల్: మండలంలోని కైతేపల్లి సచివాలయంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ మల్లికార్జునరావు 314 మందికి సర్టిఫికెట్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మండలి అంజయ్య, ఈఓపీఆర్డీ మల్లికార్జునరావు పాల్గొన్నారు. కామరాజుగడ్డ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఎంపీటీసీలు మేడికొండ సుధాకర చంద్రహాసరావు, మేడికొండ అనిల్, వైఎస్సార్ సీపీ నాయకులు బొర్రా శ్రీనివాసరావులు 394 మందికి వివిధ రకాల సర్టిఫికెట్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివపార్వతి పాల్గొన్నారు.

చెరుకుపల్లి మండలంలో..

చెరుకుపల్లి: మండలంలోని రాంబొట్లపాలెం, నడింపల్లి గ్రామ సచివాలయాలలో శుక్రవారం జగనన్న సురక్ష గ్రామసభలు నర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు చీరాల ప్రసాద్ హాజరయ్యారు. ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, తహసీల్దార్ బి.వెంకటేశ్వర్లు ఆయా సభలకు అధ్యక్షత వహించారు. 926 సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో నడింపల్లి సర్పంచి సుబ్బారావు, బీమా బాయి, సుధాకర్, మురళి పాల్గొన్నారు.

కర్లపాలెంలో..

కర్లపాలెం: పెదపులుగువారిపాలెం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ డి.సీతారామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని తహసీల్దార్ కేశవనారాయణరావుతో కలసి లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. దమ్మనవారిపాలెంలో కార్యక్రమంలో డీపీఓ దాసరి రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొని జగనన్న సురక్ష ప్రత్యేక అధికారి బి.సైదా నాయక్‌తో కలసి లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

బాపట్ల పట్టణంలో..

బాపట్ల: సంక్షేమం.. అభివృద్ధి రెండుకళ్ళులా పాలన కొనసాగుతుందని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. బాపట్ల పట్టణంలోని శీలంవారిపాలెంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ భానుప్రతాప్, వైఎస్సార్ సీపీ నాయకులు కాగిత సుధీర్‌బాబు, ఇనగలూరి మాల్యాద్రి, చింతల రాజశేఖర్, వేల్పుల మీరావలి, జోగి రాజా, కొటికలపూడి సురేష్,పద్మ,తన్నీరు అంకమ్మరావు, సోముల రాజశేఖర్‌రెడ్డి, చల్లా రామయ్య పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి మేరుగ నాగార్జున
- దోనేపూడిలో గడప గడపకు మన ప్రభుత్వం

కొల్లూరు: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. దోనేపూడి శివారు మగ్గాల పాలెం, కోటిపల్లి గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ప్రతి ఇంటికి అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి బుక్‌లెట్‌లు అందజేశారు. గ్రామ సమస్యల అడిగి తెలుసుకున్నారు. స్థానికులు సొసైటీ భూములకు పట్టాలు మంజూరు చేయించాలని ఆయనను అభ్యర్థించారు. స్పందించిన ఆయన రాజకీయాలకు అతీతంగా సొసైటీ భూముల పట్టాలు ఇప్పించడానికి కృషి చేస్తున్నానని, అయితే రైతాంగం అందరు ఒక తాటిపైకి రావాలని సూచించారు. అంతర్గత రోడ్లు, డ్రెయినేజీ సమస్య, ఇళ్ల స్థలాలు మంజూరు కాలేదని కొందరు ఫిర్యాదు చేశారు. కోటిపల్లిలో ఎస్సీ, హిందూ శ్మశాన వాటికలకు స్థలం మంజూరు చేయించాలని స్థానికులు కోరగా సానుకూలంగా స్పందించిన ఆయన శ్మశాన స్థల సేకరణ విషయంపై దృష్టి కేంద్రీకరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, సర్పంచులు వి.గౌతమి, ఎస్.వెంకటేశ్వరరావు, జి.నీలాంబరం, ఎస్.అంకమ్మరావు, ఎంపీటీసీ సభ్యులు ఈ.ప్రవీణ్, ఎ.శ్రీధర్, పి.ఆనంద్‌కిశోర్, దోనేపూడి, ఈపూరు సొసైటీ బ్యాంక్ చైర్మన్‌లు ఎన్. శివరామకృష్ణప్రసాద్, ఎస్.రామకృష్ణ, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు వి.శ్రీనివాసరావు, కె. గోపి, బి.భాస్కరరావు, మధు, వి.నాగేశ్వరరావు, ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.


పథకాలను వివరిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

ప్రజా సమస్యల పరిష్కారానికే గడప గడపకు..

- ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు
- చెరుకుపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం

చెరుకుపల్లి: ప్రజా సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం ఎంతో దోహదపడుతుందని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. మండల కేంద్రంలోని సచివాలయం-2 పరిధిలో శక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా ఇంకా ఏమైన సమస్యలు ఉన్నాయా అంటూ ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా ఉచితంగా 11 రకాల ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. గ్రామంలో మురుగు నీరు పారుదలకు కాలువలు ఏర్పాటు చేయాలని, ఇంటి స్థలాలు కావాలని పారిశుద్ధ్యం మెరుగు పరచాలని మహిళలు ఎంపీ మోపిదేవికి విన్నవించారు, . అనంతరం వీరరాఘవ పేటకు చెందిన టీడీపీ నాయకుడు బత్తుల శ్రీనివాసరావు వైఎస్సార్ సీపీలో శ్రీనివాసరావు చేరారు. కార్యక్రమంలో బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్, పార్టీ మండల కన్వీనర్ పైనం ఏడుకొండల రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు మరవాడ పావని, బండారు రామారావు, పట్టణ కన్వీనర్ ఎల్లెల రవికిరణ్, సర్పంచి దేవరకొండ వాణి, ఎంపీటీసీ నాగుల నరసింహారావు పాల్గొన్నారు.


పథకాల ద్వారా వచ్చిన లబ్ధిని వివరిస్తున్న ఎంపీ మోపిదేవి రమణారావు

పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యం

ఎంపీ మోపిదేవి

రేపల్లె రూరల్: పర్యావరణ పరిరక్షణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా రేపల్లె మున్సిపల్ పారిశుద్ధ్య విభాగానికి మంజూరైన ఏడు ఈ-ఆటోలను శుక్రవారం ప్రారంభించారు. రేపల్లె పట్టణానికి 13 ఆటోలు మంజూరయ్యాయి. తొలి విడతగా ఏడు ఆటోలు రాగా త్వరలో మిగిలిన ఆటోలు రానున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్టా మంగ, వైస్ చైర్మన్‌లు గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, తూనుగుంట్ల కాశీవిశ్వనాథ గుప్త, కమిషనర్ విజయసారథి పాల్గొన్నారు.



సంక్షిప్త వార్తలు

• నేడు దివంగత నేత వైఎస్సార్ జయంతి

వేమూరు: దివంగత నేత, ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలు శనివారం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షులు బొల్లిముంత ఏడుకొండలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేమూరు మార్కెట్ యార్డులో ఉదయం నిర్వహించనున్నట్లు చెప్పారు.

• సీఎం సానుకూల స్పందనపై హర్షం

కొల్లూరు: ఎస్సీలపై టీడీపీ ప్రభుత్వ హయాంలో బనాయించిన అక్రమ కేసులు తొలగించే విషయంలో సీఎం సానుకూలంగా స్పందించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎస్సీ సామాజిక వర్గానికి పలువురు నాయకులు కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం కొల్లూరు ఎస్సీ ఏరియాలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ ప్రభుత్వ అనుకూల నినాదాలతో హోరెత్తించారు.

• నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చుండూరు(వేమూరు): విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా శనివారం సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ అర్జునరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని చుండూరు, యడ్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలకు కోత ఉంటుందని చెప్పారు.

పిట్టలవానిపాలెం: మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ చంద్రశేఖర్ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కరెంట్ ఉండదని చెప్పారు.

భట్టిప్రోలు: భట్టిప్రోలు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ఏడుకొండలు శుక్రవారం తెలిపారు.

కర్లపాలెం: విద్యుత్ సబ్ స్టేషన్‌తో పాటు లైన్ల మరమ్మతుల నిమిత్తం మండలంలో శనివారం సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ ఎం.కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదని చెప్పానరు.

• మాదిగ దండోర ఆవిర్భావ దినోత్సవం

వేమూరు: ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ దండోరను మందా కృష్ణ మాదిగ స్థాపించడం జరిగిందని ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వేమూరి సుధీర్ మాదిగ అన్నారు. వేమూరు బస్టాండ్ సెంటరులో ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులకు జమెంట్రీ బాక్స్‌లు పంపిణీ చేశారు.

• క్రిస్టియన్ బీసీ-సీ ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణ

బాపట్ల: క్రిస్టియన్ బీసీ- సీ ఉద్యోగాలకు 90రోజులు ఉచిత శిక్షణ ఇస్తునట్లు ఎల్‌టీ కల్నల్ గేరా థామస్ పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సాల్వేషన్ ఆర్మీ మండల ప్రధాన కార్యాలయంలో మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, శ్రీభావపురి విద్యా సంస్థలు ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈనెల 12వ తేదీ నుంచి 90 రోజులు పాటు శిక్షణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సాల్వేషన్ ఆర్మీ ఐటీఐ కళాశాల ఇన్‌చార్జి మేజర్ రత్నభూషణ్, రిటైర్డు ప్రిన్సిపాల్ దాసరి శ్యామ్‌లివింగ్‌స్టాన్, భావపురి విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఆవుల వెంకటేశ్వర్లు ఉన్నారు.







